**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:21.12.2025** **సమయం: 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. గ్రామీణ ఉపాధి కల్పనలో గణనీయమైన మార్పు కోసం ప్రతిపాదించిన వికసిత్ భారత్ – ఉపాధి, ఆజీవిక గ్యారెంటీ మిషన్ – గ్రామీణ్ బిల్లు 2025 కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో ఈరోజు ఎట్ హోమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
2. మన దేశంలో ప్రజాస్వామ్య మనుగడలో ఎన్నికలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు.
3. మేడారం సమ్మక్క సారలమ్మ చరిత్రను భావితరాలకు అందించే లక్ష్యంతో మేడారం జాతర కోసం అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
4. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించేందుకు క్రీడాకారులకు తగిన ప్రోత్సాహన్ని, సౌకర్యాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తోందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ కె.శివా రెడ్డి అన్నారు

..................................................................

**బీ రామ్ బిల్లు**

గ్రామీణ ఉపాధి కల్పనలో గణనీయమైన మార్పు ప్రతిపాదించిన వికసిత్ భారత్ – ఉపాధి ఆజీవిక గ్యారెంటీ మిషన్ – గ్రామీణ్ బిల్లు 2025 కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. ఇటీవల పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన ఈ బిల్లును, ప్రస్తుతం హైదరాబాద్ శీతాకాల విడిదిలో ఉన్న రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక ఆర్థిక

సంవత్సరంలో తప్పనిసరిగా వేతనంతో 125 రోజుల పని దినాల్లో ఉపాధి కల్పించాలని ఈ చట్టం ప్రతిపాదిస్తుంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల సాధికారతకు సంతృప్త స్థాయిలో సేవలను అందించడం ద్వారా గ్రామీణ భారతాన్ని మరింత పటిష్టం చేయటానికి కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని చేసింది. అలాగే ఈ రోజు శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో ఈరోజు ఎట్ హోమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

...........MSL

**CEC**

మన దేశంలో ప్రజాస్వామ్య మనుగడలో ఎన్నికలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ **జ్ఞానేష్** కుమార్ అన్నారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగే ఈ ఎన్నికల్లో బూత్ లెవల్ అధికారులు సుశిక్షిత సైనికుల వలె కీలక భూమిక పోషిస్తున్నారని, వారి సేవలు నిరుపమానమైనవని ఆయన పేర్కొన్నారు. త్వరలో తెలంగాణలో చేపట్టనున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణను ను విజయవంతంగా నిర్వహించాలని BLO లకు CEC పిలుపునిచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో మూడురోజులగా ఆయన పర్యటిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ లో బూత్ లెవల్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం దేశంలో 12 రాష్ట్రాలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కొనసాగుతోందనీ, త్వరలో మిగిలిన రాష్ట్రాలలో కూడా SIR చేపట్టనున్నట్లు CEC **జ్ఞానేష్** కుమార్ వెల్లడించారు. .

**Soundbyte- CEC**

...........MSL

**మేడారం**

మేడారం సమ్మక్క సారలమ్మ చరిత్రను భావితరాలకు అందించే లక్ష్యంతో మేడారం జాతర కోసం అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2026 సమ్మక్క-సారలమ్మల జాతర పోస్టర్ ను ముఖ్యమంత్రి ఈ రోజు తన నివాసంలో విడుదల

చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ పాల్గొన్నారు.

డెస్క్

**సజ్జనార్**

మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే,అందుకు పూర్తి బాధ్యత వాహన యజమానులదేనని ఆయన స్పష్టం చేశారు.

**డెస్క్**

**కిషన్ రెడ్డి**

రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వాటిని అమలు చేసేలా ప్రభుత్వానికి దిశా నిర్దేశం చేయాలని కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఎన్నో రకాల హామీలు ఇచ్చిందని లేఖలో ప్రస్తావించారు. అధికారం చేపట్టాక వాటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం పై ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.

డెస్క్

**యూరియా**

రైతులు తమ ఇంటి వద్ద నుంచే యూరియా బుక్ చేసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ రూపొందించింది. ఇప్పటికే 10 జిల్లాల్లో ఈ యాప్ అందుబాటులోకి రాగా రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ యాప్ సేవలను విస్తృతం చేయనున్నారు. రైతులు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

డెస్క్

**బిఆర్ఎస్ సమావేశం**

రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని, గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మెరుగైన ఫలితాలను సాధించిందని ఆ పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు అన్నారు. ఈ రోజు తెలంగాణ భవన్ లో జరిగిన బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వానికి ఒక గుణపాఠంగా ఆయన అభివర్ణించారు.

డెస్క్

**లోక్ అదాలత్**

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లా కోర్టులలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిలతో పాటు, పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు. కక్షిదారులు సమన్వయంతో వ్యవహరించి, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయమూర్తులు సూచించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా జడ్జి ఆకాశవాణితో మాట్లాడుతూ...

**ములుగు బైట్ 1 ............**

ఈ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు, బ్యాంకు దావాలు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ కలహాల కేసులు, రుణాలు, ప్రాంసరీ నోట్ వివాదాలు వంటివి పరిష్కరించుకోవచ్చని అన్నారు. మహబూబా బాద్ జిల్లా జడ్జి లోక్ అదాలత్ ప్రాధాన్యత ను ఆకాశవాణితో విశ్లేషిస్తూ.....

**మహబూబా బాద్  బైట్ 2 ............**

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మహబూబ్ నగర్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, ఆసిఫాబాద్, ములుగు, వనపర్తి, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, మహబూబాబాద్ జిల్లా కోర్టుల్లో పలు కేసులను పరిష్కరించారు.

పిటిసి

**స్పోర్ట్స్ మీట్**

జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించేందుకు క్రీడాకారులకు తగిన ప్రోత్సాహన్ని, సౌకర్యాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ కె.శివా రెడ్డి అన్నారు. ఈ రోజు వనపర్తిలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**సౌండ్ బైట్............**

పిటిసి, వనపర్తి

**రైల్వే ఛార్జీలు**

ప్రయాణికుల టిక్కెట్ చార్జీలను పెంచుతున్నట్లు భారత రైల్వే శాఖ ప్రకటించింది. సాధారణ తరగతిలో 215 కిలోమీటర్ల లోపు వరకు ఛార్జీలను పెంచలేదు. అంతకు మించిన దూరపు ప్రయాణాలకు ఆర్డినరి క్లాస్ లో కిలోమీటర్ కి ఒక పైసా చొప్పున పెంచింది. అలాగే మెయిల్, ఎక్స్ ప్రెస్,నాన్ - ఏసీ, ఏసీ తరగతులకు కిలోమీటర్ కి 2 పైసలు చొప్పున ఛార్జీలను పెంచినట్లు పేర్కొంది .

డెస్క్